నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
బుధవారం | 08 మే 2024 పేజీలు 8

### జిల్లా వ్యాప్తంగా వర్షాలు

# ఉరుములు, మెరుపులు

**కర్నూలు, మేజర్ న్యూస్ :** ద్రోని ప్రభావం కారణంగా జిల్లాలో పలు చోట్ల వర్షాలు కురిసాయి. మరో మూడు రోజులు ఈ వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. కర్నూలు నగరంలో మంగళవారం సాయంత్రం వడగాండ్ల వాన కురిసింది. నగరంలో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని ముచ్చుమర్రిలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడి కాలిపోయిన దృశ్యాలను కొందరు కెమెరాల్లో బంధించారు.



ముచ్చుమర్రిలో పిడుగు పడి కాలిపోతున్న కొబ్బరిచెట్టు

### పార్కును నిర్మించండి..లేని పక్షంలో

# ఎన్నికలను బహిష్కరిస్తాం

- నాల్గవ తరగతి ఎంప్లాయిస్ కాలనీవాసుల హెచ్చరిక
- ప్రభుత్వాలు మారినా.. మా సమస్యలను ఎవ్వరూ పట్టించుకోలేదు..
- ఎన్ని వినతులు ఇచ్చినా బుట్టదాఖలే..
- ప్రథమ పౌరుడి వార్డులోనే 20 ఏళ్లుగా పరిష్కారం కాని సమస్య
- జిల్లా కలెక్టర్ స్పందిస్తారా?



పార్కు స్థలాల్లో ఏర్పాటు చేసిన కొట్టాలు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగరంలోని 4వతరగతి ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ కాలనీలో సమస్యలు తీరడం లేదు. సొసైటీ సభ్యులు అధికారులు..పాలకుల చుట్టూ ఎన్నిరోజులు ప్రదక్షిణలు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. అన్యాక్రాంతానికి గురైన 7.5ఎకరాల పార్కు స్థలం కోసం సొసైటీ వాసులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొంది. మిగతా 2లో



ఎన్నికలు బహిష్కరిస్తున్నామంటూ ఆందోళన చేస్తున్న 4వతరగతి ఎంప్లాయిస్ కాలనీ వాసులు(ఫైల్‌ఫోటో)

### స్థానికుడు వర్సెస్

# స్థానికేతరుడు



డాక్టర్.సుధీర్ దారా

**కర్నూలు ,మేజర్‌న్యూస్ బ్యూరో :** వైకాపా పుట్టినప్పటి నుండి నందికొట్కూరు ఆ పార్టీకి అండగా నిలుస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో వైసీపీ నుండి పోటీ చేసిన ఐజయ్య, ఆర్థర్ భారీ మెజారిటీతో విజయం సాధించారు. 2014ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థికి 10వేల లోపు మెజారిటీ వస్తే 2019 ఎన్నికల్లో 40వేల మిగతా 2లో

- నందికొట్కూరులో దారా సుధీర్‌కు ఎదురుగాలి?
- బైరెడ్డి సిద్ధార్థరెడ్డి - సుధీర్‌తో కలిసి ప్రచారం ఎందుకు చేయడం లేదు?
- సిట్టింగ్ ఎమ్మెల్యే సుధీర్ గెలుపుకు గండికొడతారా?
- నందికొట్కూరు నియోజకవర్గ వైకాపా పై ప్రత్యేక కథనం



బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోకవర్గంలో వైసీపీకి ఎదురుగాలి తప్పేలా లేదు. వైకాపా ఆవిర్భావం నుండి కంచుకోటగా ఉన్న ఇక్కడి నుండి స్థానికేతరుడిని బరిలోకి దింపడంతోనే ఈ పరిస్థితి తలెత్తిందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. తనకు కంచుకోటలాంటి నందికొట్కూరు నియోజకవర్గంలో ఎవరిని బరిలోకి దింపినా గెలుపు ఖాయమన్న ధీమాతో వైసీపీ తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు తిప్పికొట్టబోతున్నారన్నది రాజకీయ వర్గాల విశ్లేషణ. స్థానికేతరుడిని తెచ్చి తమ నెత్తిన కూర్చోబెడితే చూస్తూ ఊరుకుండేది లేదని తేల్చేందుకు నందికొట్కూరు నియోజకవర్గ ఓటర్లు సిద్ధమవుతున్నారని అనేక సర్వేలు చెబుతున్న మాట. సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్‌కు ప్రజల్లో ఆదరణ ఉన్నా సర్వేల పేరు మీద ఆయనను కాదని కడప జిల్లాకు చెందిన డాక్టర్ దారా సుదీర్‌ను వైకాపా తన అభ్యర్థిగా తెరమీదకు తెచ్చింది. ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గానికి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని నియోజకవర్గ ఇంఛార్జ్‌గా నియమించిన వైసీపీ అధిష్టానం అందుకు ప్రతిఫలాన్ని అనుభవించబోతోందని స్పష్టమవుతోందన్నది రాజకీయ నిపుణుల మాటగా వినిపిస్తోంది.

# పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ జి.సృజన



జిల్లా ఎన్నికల అధికారి /జిల్లా కలెక్టర్ జి.సృజన

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మే 13న తేదీన సాధారణ ఎన్నికల సందర్భంగా పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా జిల్లాలో 28మోడల్ పోలింగ్‌స్టేషన్లు, మహిళల నిర్వహణలో 8పోలింగ్ స్టేషన్లు, యువత నిర్వహణలో 2పోలింగ్‌స్టేషన్లు, వికలాంగుల నిర్వహణలో రెండు పోలింగ్ స్టేషన్‌లు మొత్తం 40ప్రత్రేయక పోలింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.సృజన తెలిపారు. జిల్లాలో మహిళా ఓటర్లు, యువత, వికలాంగుల్లో అవగాహన కల్పించడంతోపాటు జిల్లాలో పోలింగ్‌శాతం పెంచడమే లక్ష్యంగా 40ప్రత్యేక పోలింగ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మిగతా 2లో

# 9న సీఎం జగన్ కర్నూలుకు రాక



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 9వతేదీన కర్నూలుకు వస్తున్నట్లు వైసీపీ జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, కర్నూలు జిల్లా వైసీపీ అధ్యక్షురాలు సిత్రా సత్యనారాయణ,కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య, కర్నూలు ఎమ్మెల్యే ఇంతియాజ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కర్నూలు నియోజకవర్గంలోనివైఎస్సార్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన సభ స్థలం, మిగతా 2లో

- మాజీ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్
- ఫరూక్‌ను గెలిపించుకోకపోతే మైనార్టీలు పోటీకి దూరం
- తాతిరెడ్డి తులసిరెడ్డి

### చేనేత కార్మికుల సమస్యల

# పరిష్కారానికి కృషి చేస్తా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. చేనేత కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఫరూక్,మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి, బైరెడ్డి శబరి , తులసిరెడ్డి, డా. రవికృష్ణలు హాజరయ్యారు. ఫరూక్ మాట్లాడుతూ వైసీపీ ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయలేదన్నారు.చేతి వృత్తుల వారికి మిగతా 2లో



ఫరూక్‌ను గజమాలతో సన్మానిస్తున్న దృశ్యం

సూర్య

బుధవారం | 08 మే 2024

# స్థానికుడు వర్సెస్ స్థానికేతరుడు

**(మొదటి పేజీ తరువాయి)**

ఓట్ల మెజారిటీ ఇచ్చారు నందికొట్కూరు ఓటర్లు. 2014ఎన్నికల సమయంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వైకాపాలో లేరు. 2019 ఎన్నికల నాటికి వైకాపా తెరమీదకు వచ్చిన బైరెడ్డి సిద్ధార్థరెడ్డి నందికొట్కూరు నియోజకవర్గంలో కీలకంగా మారారు. ఆ ఎన్నికల్లో ఆర్థర్‌కు భారీ మెజారిటీ రావడం వెనుక బైరెడ్డి సిద్ధార్థరెడ్డి బలం కారణమనే వాతావరణాన్ని సృష్టించుకోవడంలో ఆ వర్గం సక్సెస్ అయ్యింది. అయితే, జగన్మోహన్‌రెడ్డికి అనుకూలంగా ఓటర్లు తీసుకున్న నిర్ణయం ఈ భారీ మెజారిటీకి కారణమన్నది అసలు విషయం. 2019 ఎన్నికల తర్వాత ఎమ్మెల్యే ఆర్థర్, నియోజకవర్గ పార్టీ ఇంఛార్జ్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మధ్య దూరం పెరిగింది. పెరిగిన అంతరాలు నిప్పు రాజేసాయి. నియోజకవర్గ వైసీపీ రెండుగా చీలిపోయింది. తానేమీ తక్కువ కాదన్నట్లుగా ఆర్థర్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డితో ఢీ అంటే ఢీ అన్నట్లుగా వ్యవహరించారు. కొన్ని సందర్భాల్లో బాహాబాహీకి రెండు వర్గాలు సిద్ధమయ్యాయి. అధిష్టానం ముందే రెండు వర్గాలు కొట్టుకున్న సందర్భాలున్నాయి. ఆర్థర్‌కు ప్రజల్లో ఆదరణ ఉన్నా బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వ్యతిరేకించడంతోనే ఎక్కడో కడప నుండి డాక్టర్ దారా సుధీర్‌ను రంగంలోకి దించింది వైకాపా అధిష్టానం. సిద్ధార్థరెడ్డి తొలుత లబ్బి వెంకటస్వామిని తీసుకెళ్లి ముఖ్యమంత్రిని కలిసారు.ఆ సమయంలో లబ్బికి మరో అవకాశం లభించబోతోందని వార్తలు వచ్చాయి. చివరకు దారా సుదీర్‌ను పార్టీ తన అభ్యర్థిగా ప్రకటించింది.

వైకాప తన అభ్యర్థిగా దారా సుదీర్ ప్రకటించే వరకు నందికొట్కూరు నియోజకవర్గంలో ఏ ఒక్కరికీ ఆయనెవరన్నది తెలియదనడంలో ఎలాంటి సందేహం లేదు. వైకాపాకు బలమైన నియోజకవర్గం కాబట్టే పార్టీ అధిష్టానం నిర్ణయాన్ని డాక్టర్ సుధీర్ అంగీకరించారని, ఆ కారణంగానే ఇక్కడ పోటీ చేసేందుకు సాహసించాడన్న వార్తలు ఉన్నాయి. అయితే, ఆయన స్థానికేతరుడని, ఆయనను ఎన్నుకుంటే ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకుంటారన్న ప్రశ్నలను తెదేపా నియోజకవర్గ ఓటర్ల మనసుల్లోకి బలంగా ఎక్కించడంలో సక్సెస్ అయ్యింది. ఇప్పుడక్కడ స్థానికుడైన జయసూర్య (తెదేపా) స్థానికేతరుడైన డాక్టర్ సుధీర్ (వైకాపా) మధ్య పోటీ ఉంది. ఇక్కడ ఇంకో కీలకమైన వ్యవహారం నడుస్తోంది. నామినేషన్ల దాఖలు సమయంలో డాక్టర్ దారా సుధీర్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి కలిసారు తప్పిస్తే ఇప్పటి వరకు ఇద్దరూ కలిసి ప్రచారం చేయకపోవడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.ఎవరికి వారుగా ప్రచారం చేస్తుండడాన్ని రాజకీయ వర్గాలు ఆసక్తిగా పరిశీలిస్తున్నాయి. ఇద్దరూ ఎందుకు కలిసి ప్రచార కార్యక్రమాల్లోపాల్గొనడం లేదనే ప్రశ్నకు సమాధానాలు కరవయ్యాయి. దీనిపై నోరు మెదిపేందుకు వైకాపా వర్గాలు భయపడుతున్నాయి. స్థానికేతరుడనే ముద్రతో పాటు బైరెడ్డి సిద్ధార్థరెడ్డితో సఖ్యత లేదన్న వార్తలు వైకాపా వర్గాలను ఆందోళనలోకి నెడుతున్నాయి. అలాగే, వైకాపా టికెట్ నిరాకరించిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆర్థర్ కాంగ్రెస్‌పార్టీ నుండి పోటీ చేస్తున్నారు. తాను గెలవకపోయినా దారా సుధీర్‌ను ఓడించడమే లక్ష్యంగా ఆయన పని చేస్తున్నట్లు తెలుస్తోంది. తన బలమేంటన్నది వైకాపా అధిష్టానానికి చూపించాలన్న వైపుగా ఆయన ప్రచారం చేస్తున్నారు. ఇది కూడా సుధీర్‌కు శాపంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. స్థానికేతరుడనే ముద్ర, బైరెడ్డి సిద్ధార్థరెడ్డితో సఖ్యత లేదంటూ వస్తున్న వార్తలు, వైకాపాను ఓడించడమే లక్ష్యంగా బరిలో ఉన్న ఆర్థర్ సుధీర్‌కు నిద్ర లేకుండా చేస్తున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

## పార్కును నిర్మించండి.. లేని పక్షంలో ఎన్నికలను బహిష్కరిస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

ఈ సమస్యను పరిష్కరించాలంటూ గత కొన్నేళ్లుగా వినతులు అందిస్తు న్నా అవి బుట్టదాఖలు కావడం తప్పా తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. నగర ప్రథమపౌరుడు ప్రాతినిధ్యం వహించిన వార్డులోనే ఈ సమస్య ఉండటం గమనార్హం.

**4వ తరగతి ఎంప్లాయిస్ హౌసింగ్ సొసైటీ కాలనీ ఏర్పడిందిలా!:** నగర ంలో 1989లో 4వతరగతి ఎంప్లాయిస్ కాలనీ 82ఎకరాల్లో ఏర్పడిం ది. కాలనీలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజల ఆహ్లాదకరం కోసం 7.5 ఎకరాల భూమిని కేటాయించారు. అందులో 4 ఎకరాలు ఒక ప్రాంతంలో, ఒక ఎకరా మరో చోట, మరో1.5ఎకరాలను, మరో చోట 90సెంట్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే 20ఏళ్ల క్రితం అప్పటి నాయకులు, ప్రజా సంఘాల అండదండలతో పార్కు స్థలాల్లో అనధికా రికంగా కొందరు కొట్టాలు వేసుకున్నారు.

**20ఏళ్లుగా తీరని సమస్య:** 4వతరగతి ఎంప్లాయిస్ కాలనీలో అన్యా క్రాంతమైన పార్కు స్థలాల సమస్య గత 20ఏళ్లుగా పరిష్కారం కావడం లేదు. పార్కు స్థలాల్లో అక్రమంగా కొట్టాలకు కరెంటు ఛార్జీలు కూడా వసూలు చేస్తున్నారు. 4వతరగతి ఎంప్లాయిస్ కాలనీ వాసులు సాయంత్రం సమయంలో సేదతీరేందుకు ఏర్పాటు చేసుకున్న పార్కు స్థలాలను అన్యాక్రాంతమైన అటు అధికారులు కాని.. ఇటు పాలకులు గాని ఏ మాత్రం పట్టించుకోలేదు. అధికారులు నాయకుల ఒత్తిళ్లతో మిన్నకుండిపోయారన్న విమర్శలు గుప్పిస్తున్నారు. నాయకులు తమ ఓట్లు వస్తాయన్న ఆశతో కొట్టాల తొలగింపుకు సహకారాలు అందించ డం లేదన్న ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఎన్ని నిరసనలు నిర్వహించినా తమ గోడను ఎవరూ పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోతున్నారు. ఆన్‌లైన్ ద్వారా సీఎంఓకు సైతం తమ సమస్యపై ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి స్పందన రాలేదని కాలనీ వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. ఎన్ని వినతులు అందజేసినా అవన్నీ బుట్ట దాఖలయ్యాయని మండిపడుతున్నారు. దీంతో కాలనీ వాసులు ఓ నిర్ణయాన్ని వచ్చారు.

**పార్కు నిర్మించిన వారికే మా మద్ధతు.. లేని పక్షంలో ఎన్నికలు బహిష్కరణ:** గత 20ఏళ్ల కోసం పార్కు స్థలాల కోసం ఉద్యమిస్తున్న కాలనీ వాసులు ఇప్పుడు ఓ కఠిన నిర్ణయం తీసుకున్నారు. కాలనీకి చెందిన పార్కుల స్థలాలను తిరిగి తమకు అప్పగించిన పార్టీకే తమ పూర్తి మద్ధతు ఇస్తామంటూ చెబుతున్నారు. లేని పక్షంలో తమ కాలనీ వాసులు ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలను బహిష్కరిస్తామం టూ గత రెండురోజుల క్రితం నిరసన వ్యక్తం చేశారు. దీంతో నగరంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. కాలనీలో మొత్తం 1,300ల ప్లాట్లు,13వేల జనాభా, 6,500 ఓటర్లు ఉన్నారు. అన్యాక్రాంతానికి గురైన తమ పార్కు స్థలాలను తిరిగి ఇప్పించిన వారికే తమ ఓట్లు వేస్తామని,లేని పక్షంలో కాలనీ వాసులమంతా ఎన్నికలను బహిష్కరిస్తామని ఇప్పటికే అల్టిమేటం సైతం జారీ చేశారు.

**కలెక్టర్ ఈ సమస్యపై స్పందిస్తారా?:** జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేం దుకు జిల్లా కలెక్టర్ జి.సృజన స్వీప్ కార్యక్రమం ద్వారా ర్యాలీలు, ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఇదిలా ఉండగా కాలనీ వాసులు తమ సమస్యలు పరిష్కారం కాకపోతే ఎన్నికలను బహిష్కరిస్తామంటూ అల్టిమేటం జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై ఎలా స్పందిస్తారో వేచి చూడాలి. ఎన్నికలకు కేవలం ఐదురో జుల సమయం మాత్రమే ఉంది. దీంతో ఈ సమస్య పరిష్కారం అవు తుందా.. అధికారులు, పాలకులు ఏ విధంగా స్పందిస్తారన్నది వెయ్యి డాలర్ల సమస్య మారింది.

# చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**(మొదటి పేజీ తరువాయి)**

తెలుగుదేశం ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. తులసిరెడ్డి మాట్లాడుతూ ఫరూక్‌ను ఎన్నికల్లో గెలిపించకపోతే రాబోయే రోజుల్లోమైనార్టీలు పోటీచేసేందుకు వెనుకాడతారన్నారు. మాజీ మంత్రి ఏరాసు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జగన్‌కు బటన్ నొక్కడం ఒక్కటే తెలుసన్నారు. పోలవరాన్ని పూర్తి చేయలేని ఘనుడన్నారు. డా. రవికృష్ణ మాట్లాడుతూ వైసీపీ నేతలు ఫరూక్ అభివృద్ధి చే యలేదని మాట్లాడటాన్ని తప్పు పట్టారు. నంద్యాల కోసం సొంత ఆస్తులను ఇచ్చారన్నారు. టౌన్ హాల్, ఎన్టీఆర్ షాదిఖానా ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు. అనంతరం దూదేకుల ఆత్మీయ సమ్మేళనంలో ఫరూక్, ఏరాసు, బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, బైరెడ్డి శబరి, రవికృష్ణ, భూమా, డా. బాబన్‌లు హాజరయ్యారు. ఫరూక్ మాట్లాడుతూ దూదేకులకు రాజకీయ గుర్తింపు ఇచ్చిన పార్టీ టీడీపీ అన్నారు. ఫెడరేషన్ మొదటి చైర్మెన్ నంద్యాల వాసి అన్నారు. టీడీపీతో దూదేకులకు ఎంతో అనుబంధం ఉందన్నారు. భూమా మాట్లాడుతూ రాష్ట్రానికి తెలుగుదేశం ప్రభుత్వం అవసరమన్నారు. ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు మద్దతు టీడీపీకి ఉందన్నారు. బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆస్తులు సంపాదించుకునేందుకు రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు వచ్చానన్నారు.



మాట్లాడుతున్న ఎన్ఎండి ఫరూక్

**ఎన్నికల్లో మోసపోయిన ప్రజలు,- నంద్యాలలో టీడీపీ విజయం తథ్యం- సుగాలిమెట్ట, చాబోలు ప్రజాగ ళంలో ఎన్ఎండి ఫరూక్ :** 2019 ఎన్నికల్లో ఒక్క చాన్స్ మాయలో పడి ప్రజలు మోసపోయారని నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. మూడు రాజధానులని అమరావతిని చంపేశారని ధ్వజమెత్తారు. జగన్ పాలనలో మొదటి బాధితులు యువతేనన్నారు. ఒక్క కంపెనీని తీసుకొని రాకపోగా ఉన్న కంపెనీలను బెదిరించి తరిమేశారన్నారు. నంద్యాల మండలం సుగాలిమెట్ట టీడీపీ నాయకులు రమేష్ నాయక్, కార్తీక్ నాయక్, విజయ్‌నాయక్, జనార్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, బాలాజీ నాయక్, మోహన్ నాయక్, చాబోలు గ్రామ టీడీపీ నాయకులు ఇలియాస్, ధనుంజయ, గుర్రప్ప, నాయుడు, బోగేశ్వరరెడ్డి, రామచంద్రుడు, టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఫరూక్, ఆర్ఐసి మాజీ ఛైర్మెన్ ఎవి సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి తులసిరెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫరూక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు మాట తప్పను మడమ తిప్పను అన్నాడని, ఇప్పుడు మోసానికి ప్యాంట్ షర్ట్ వేస్తే అచ్చం జగన్ లాగే ఉంటుందన్నారు. ప్రజలను, రాష్ట్రాన్ని కాపాడుకోవాలని ప్రజాగళం ఏర్పడిందన్నారు. పొత్తు కోసం త్యాగం చేసి మొదటి అడుగు వేసిన జనసేన అధినేత పవన్ స్టార్ పవన్ ప్రశ్నించే గొంతుక అన్నారు. ప్రజల తరుపున పోరాడేది పవనేనన్నారు. మంత్రిగా ఉన్నప్పుడు చాలా అభివృద్ధి పనులు చేశానన్నారు.గ్రామాలకు మంచినీటి సౌకర్యం, రోడ్లు, కాల్వలు వేయించానన్నారు. వైసీపీ నాయకులు గ్రామాల ను విస్మరిస్తూ అక్కడి సమస్యలు పట్టించుకోలేదన్నారు. గెలిచిన వెంటనే సుగాలి మెట్ట,చాబోలుగ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి వాటికి కావాల్సిన సౌకర్యాలు, మంచి సౌకర్యం, రోడ్లు, డ్రైనేజ్‌లు ఏర్పాటు చేస్తానన్నారు.టీడీపీ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

**నంద్యాల సమగ్రాభివృద్ధికి కృషి చేశా-మాజీ మంత్రి ఫరూక్ :** నంద్యాల నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి కృషి చేశానని మాజీ మంత్రి ఫరూక్ అన్నారు. ప్రజల సంక్షేమం కోసం నేనెంతో కష్టపడ్డాన ని, కోవిడ్ సమయంలో పేదలకు అండగా ఉన్నానన్నారు. మంగళవారం నంద్యాల 9వ వార్డు టీడీపీ ఇంచార్జి చెన్నం శెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫరూక్ మాట్లాడుతూ గుడిపాటి గడ్డలో ఎన్నో సమస్యలను పరిష్కరించానన్నారు. మంత్రిగా ఉన్నపుడు మంచినీటి సౌకర్యం, రోడ్ల విస్తరణ, కాలువలు తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు. మహా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 18 నుంచి 50 ఏళ్లలోపు మహిళలకు నెలకు రూ.1500, 50 ఏళ్ళు దాటినవారికి నెలకు రూ.4 వేలు పింఛన్, అవ్వతాతలకు రూ.4వేలు పింఛన్, దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్ అందిస్తామన్నారు. ఏడాదికి ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవీఆర్ ప్రసాద్, డాక్టర్ రవికృష్ణ, బోయ రామకృష్ణ, కామిని మల్లికార్జున, గుడిపాటి రవి, పత్తి వెంకట సుబ్బయ్య, సింహాద్రి సురేష్, పెద్ద మురళి, అబ్దుల్‌కలాం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)**

కర్నూలు నియోజకవర్గంలో-1, పత్తికొండలో-5, కోడుమూరులో-4, ఎమ్మిగనూరులో-3, మంత్రాలయంలో-4,ఆదోనిలో-1, ఆలూరులో-6, పాణ్యంలో-4మొత్తం 28మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే ప్రత్యేకంగా మహిళా పోలింగ్‌సిబ్బందితో నిర్వహించేలా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒకటి చొప్పున 8పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## 9న సీఎం జగన్ కర్నూలుకు రాక

**(మొదటి పేజీ తరువాయి)**

హెలిప్యాడ్‌ను పరిశీలించారు. సీఎం జగన్ వైఎస్సార్ సర్కిల్‌లో నిర్వహించే సభలో పాల్గొంటారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం రామక్రిష్ణ, గ్రంధాలయ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ నుండి వైసీపీలో చేరిక



**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని ఎరకలచెరువు గ్రామానికి చెందిన టీడీపీకి చెందిన నాయకులు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు.పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్‌రెడ్డి,వారిని పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.ఎరకులచెరువుకు చెందిన కావలి కృష్ణ,మాజీ ఉప సర్పంచ్ నరసింహుడు,కురువ శేఖర్,పెద్ద నరసింహులు,కావలి రాము,మహదేవయ్య, రాజశేఖర్, నారాయణ, పెద్దనారాయణ,మహేష్,బోజరాజు,గోరంట్ల వెం కట రాముడు,నాగేశ్వర రావు,ఎస్సీ కాలనీకి చెందిన పరుశురాముడు,చంటి,రాజు, ప్రసాద్, భాస్కర్,ఇంకా పలువురు వైసీపీ పార్టీలో చేరారు.

# నవరత్నాలతో ప్రతిఒక్కరికీ లబ్ధి..క్రిష్ణగిరి ఎంపిపి

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** నవరత్నాల పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి కల్గిందని క్రిష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి అన్నారు.మండల పరిదిలోని పాపలకొత్తూరు,పులిచెర్ల,రాగులపాడు ఆలంకొండ గ్రామాలలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పత్తికొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మను,కర్నూలు వైసీపీ ఎంపి అభ్యర్థి బి.వై రామయ్యను గెలిపించాలని ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ సభ్యురాలు కె.యి సుభాషిణి,మండల కన్వీనర్ ఆర్.బి వెంకట రాముడు,ఎంపీటీసీ సభ్యులు మురళీధర్‌రెడ్డి,నాయకులు ఆర్.లక్ష్మీ కాంతరెడ్డి,వెంకటేశ్వరరెడ్డి,గిడ్డయ్య ఇంకా పలువురు పాల్గొన్నారు.



# ప్రేమ పేరుతో పెళ్ళి చేసుకుంటానని యువకుడు మోసం

## - యువతి ఆత్మహత్యాయత్నం


ఆత్మహత్యయత్నానికి పాల్పడిన యువతి

**ఆదోని, మేజర్‌న్యూస్ :** ప్రేమ పేరుతో సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్ గ్రేడ్-2 జూనియర్ లైన్‌మెన్ విద్యుత్ ఉద్యోగి తనను మోసం చేశాడని ఓ యువతి మంగళవారం మధ్యాహ్నం తమ బంధువుల ఇండ్లలో ఎవరు లేని సమయంలో ఆత్మహత్య యత్నంకు పాల్పడింది. పక్కనే ఇంట్లో వాళ్లు దానిని గమనించి హుటాహుటీనా ఆదోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకెళ్తే ఎమ్మిగనూరు రూరల్ దేవిబెట్ట గ్రామంలో నివాసం ఉంటున్న బంటుపల్లి ప్రశాంత్ కుమార్ కె.నాగలాపురం సచివాలయంలో జూనియర్ లైన్‌మెన్ విద్యుత్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈయన తండ్రి చిన్న నరసన్న అలియాస్ లారెన్స్ తల్లి గిడ్డమ్మ అలియాస్ మరియమ్మ బంటుల్లి ప్రశాంత్ కుమార్ దేవిబెట్ట గ్రామంలోనే ఉంటున్న యువతి ప్రేమ పేరుతో దాదాపు 5సంవత్సరాల నుండి వెంటపడ్డాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా లోపరుచుకున్నాడు. అనంతపురం ఏస్కే యునివర్శిటీలో బి.టెక్ రెండవ సంవత్సరం చదువుతున్న యువతిని మనం పెళ్లి చేసుకుందామని రమ్మని యూనివర్శిటీ నుండి ఆదోనికి తీసుకురావడం జరిగింది. శనివారం మధ్యాహ్నం పెళ్లి బట్టలు ఆదోనిలో షాపింగ్ చేసుకొని ఆదివారం చర్చిలో పెళ్లి చేసుకుంటానని తన స్నేహితులతో, ఆదోని రూరల్ అసిస్టెంట్ ఇంజనీరింగ్‌కు చూపించి మా పెళ్లికి మీరందరూ రావాలని తెలియజేసి సాయంత్రం సమయంలో మా ఆఫీసుకెళ్లి మూడు రోజులు లీవ్ పెట్టి వస్తానన్న ప్రశాంత్ కుమార్ సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి రాత్రి వరకు రాకుండా ఉండడంతో ఫోన్ చేసిన యువతి ఎదురు చూసి బంధువుల ఇంటికి వెళ్లడం జరిగింది. రాత్రి యువతి సెల్‌ఫోన్‌కు మేసేజ్ పెట్టాడు. నిన్ను పెళ్లి చేసుకోవడం మా అమ్మకు ఇష్టం లేదని, పెళ్లి చేసుకుంటే మా అమ్మ ఆత్మహత్య చేసుకుంటానని బెధిరిస్తుంది. కావున నీవు నన్ను వదిలేయ్ నీ జ్ఞాపకాలతో జీవిస్తానని మేసేజ్ పెట్టడం జరిగింది. యువతి తనను ప్రేమ పేరుతో లోపరుచుకొనిన నన్ను ప్రశాంత్ కుమార్ పెళ్లి చేసుకోవాలి, నాకు న్యాయం జరిగేంతవరకు పోరాడుతానని తెలియజేసింది. ప్రేమ పేరుతో ఇలా మోసం చేసినా సచివాలయ ఉద్యోగి అయిన బంటుపల్లి ప్రశాంత్ కుమార్‌పై దిశా చట్టం చర్యలు తీసుకోవాలని, ఇలాంటివి పునరావృత్తం కాకుండా యువతికి వివాహం చేసి యువతికి న్యాయం చేయాలని బంధువులు కోరారు. యువతి ఆదోని ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.


ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడు




### అంగసకల్లు లో టిడిపి నాయకులపై హత్యాయత్నానికి ప్రయత్నించిన

# వైసీపీ నాయకులు

### నలుగురు టీడీపీ కార్యకర్తలకు తీవ్ర గాయాలు







**ఆలూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని అంగస కల్లు గ్రామంలో మంగళవారం టిడిపి కార్యకర్తలు అదే గ్రామంలోని వైసిపి కి చెందిన దూదేకొండ యంకన్న,నాగరాజు, శీనప్ప, రమేష్,మునానహళ్లి ఉలిగప్ప, అశోక్,వినోద్,రవి,లెంకన్న,గుడిసిలి శీనప్ప లు కలసి గొడ్డళ్లు, రాడ్లు,కర్రలతో మూకుమ్మడిగా వచ్చి తాను,తన తమ్ముడు రామాంజి పై దాడి చేస్తుండగా అడ్డువచ్చిన బీమలింగ,రమేష్ ,చంద్ర లపై కూడా హత్య చేసేందుకు ప్రయత్నించినట్లు బాధితుడు పుండుకూర దేవేంద్ర తెలిపారు.బాధితులు తెలిపిన వివరాల మేరకు మనేకుర్తి గ్రామ పంచాయితీ లో టిడిపి హవా ను జీర్ణించుకోలేక మజరా గ్రామమైన అంగసకల్లు గ్రామంలో కొందరు వైసిపి నాయకులు టిడిపి నాయకుడు మనేకుర్తి రాజశేఖర్ ను గ్రామంలో ప్రచారానికి రాకూడదని చెప్పగా గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలమైన తమ అండతో వస్తున్నాడని కక్ష పూరితంగా హత్యచేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. మంగళవారం ఉదయం ఇంటిదగ్గర మట్టి పని చేసుకుంటుండగా మూకుమ్మడిగా వచ్చి తీవ్రంగా దాడిచేయాగా స్పృహ తప్పి పడిపోవడంతో మృతి చెందారని వదిలేసి పారిపోయారన్నారు. స్థానికులు, కుటుంబసభ్యులు ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని తెలిపారు.జరిగిన విషయాన్ని పోలీసు లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడిచేసినవారిలో గతంలో గ్రామంలో ఓ వ్యక్తిని హత్యచేసిన ఘటనలో ముగ్గురు పై కేసులు ఉన్నాయని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని గ్రామంలో ఎలాంటి అవాంచీయ సంఘటనలు జరుగ కుండా పోలీస్ పికెట్ ఏర్పాటు చేసినట్లు తెలిసింది.

# నంద్యాలలో వైసీపీకి తిరుగులేదు

## - భారీ మెజార్టీ రావడం తథ్యం

## _ నాగిణి రవి సింగారెడ్డి, ధరణి రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ :** నంద్యాలలో వైసీపీకి తిరుగులేదని, భారీ మెజార్టీ తథ్యమని శిల్పా నాగిని రవి సింగారెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. మంగళవారం నంద్యాల 40వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో నాగిణి రవి సింగారెడ్డి, ధరణి రెడ్డిలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

గత 25 ఏళ్లుగా నిరంతరంగా నంద్యాలలో పేద, మధ్యతరగతి ప్రజలకు శిల్పా సేవాసమితి ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రజల్లో ఎల్లపుడూ ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరిస్తూ అభిమానాన్ని ఎమ్మెల్యే శిల్పా రవి చూరగొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి, లక్ష్మీదేవి, పతంగి రవి, గోవిందరావు, నాగరాజు, చాంద్‌బై, పతంగి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య



**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** దళిత జనబాంధవుడు దామోదరం సంజీవయ్య అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బాబురావు అన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 52వ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య అత్యున్నత పదవులు అలంకరించారన్నారు. ఆయన రాష్ట్రానికి చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ సుధాకర్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధి పి.మురళీక్రిష్ణ, కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు దామోదరం రాధాక్రిష్ణ, ఉండవల్లి వెంకటయ్య, అనంతరత్నం, బతుకన్న, సయ్యద్‌నవీద్, చంద్రశేఖర్, లాజరస్, ప్రమీల, నాగశేషులు, అమన్, వెంకటరాముడు, ఎజాస్‌అహ్మద్, జోసి సదానందం, లలిత, వెంకటస్వామి, బజారన్న, రంగస్వామి, జేమ్స్, ఆశీర్వాదం, కెవిలక్ష్మి, మద్దమ్మ, సలోమి పాల్గొన్నారు.

# మంచి చేసిన నాయకులను మరవద్దు

## - శిల్పా నాగిని రవి సింగారెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్:** మీ కోసం మంచి చేసిన నాయకులను మరువరాదని శిల్పా నాగిని రవి సింగారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని 32వ వార్డులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ఒక్కసారి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్న నాయకుల కుత్రలను గ్రహించాలన్నారు. సాధ్యపడని హామీలతో రూపొందించిన మానిఫెస్టోలోని అంశాలు కేవలం ప్రజలను ఆకర్షించడానికేనన్నారు. ప్రచారంలో వైసీపీ నాయకులు ఖాసీం, దస్తగిరి రెడ్డి, అశోక్ రెడ్డి, ఆర్టీసీ భాస్కర్ రెడ్డి, క్రిష్ణారెడ్డి, రైల్వే మాధవ రెడ్డి, సుబ్బారెడ్డి, నాగేశ్వర రెడ్డి, పోలూరు మహేశ్వర రెడ్డి, దాల్‌మిల్ అమీర్, భాస్కర్ రెడ్డి, అనంత లక్ష్మి, భాస్కర్ రెడ్డి, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెండోరోజు సజావుగా పోస్టల్ బ్యాలెట్


పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో రెండోరోజు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీనివాసులు తెలిపారు. జిల్లాలోని 6 నియోజక వర్గాల్లో మంగళవారం రాత్రి 7గంటల వరకు నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్‌లో అత్యవసర సర్వీసులకు చెందిన ఉద్యోగులు 6,958మంది వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. సోమ, మంగళవారాల్లో 12,694 (76.4శాతం) మంది అత్యవసర సర్వీసులు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో 1818మంది ఓటర్లు, శ్రీశైలంలో 1491, నందికొట్కూరులో 2056, డోన్‌లో 2209, నంద్యాలలో 3068, బనగానపల్లెలో 2052మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల సౌలభ్యం కోసం ఎక్కడైతే శిక్షణ ఇచ్చామో ఆయా ప్రాంతంలోనే ఓటు హక్కు వేసుకొనే అవకాశం కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే మన జిల్లాలో ఉన్నవాళ్లు ఏ నియోజకవర్గంలో ఓటు ఉంటే ఆయా నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇతర జిల్లాలో ఓటు ఉన్నవాళ్లు మన జిల్లాలో ఎక్కడైతే పనిచేస్తూ ఫారం-12డి ఇచ్చిన రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు.

# టిడిపి నేతలకు దుష్ప్రచారమే అస్త్రం

## - ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్‌రెడ్డి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** సార్వత్రిక ఎన్నికలలో దుష్ప్రచారమే అస్త్రంగా టీడీపీ నాయకులు రాజకీయానికి తెర లేపారని ప్రజలకు తాము ఏం చేస్తామో చెప్పే పరిస్థితిలో లేరని నంద్యాల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల 24వ వార్డులో కౌన్సిలర్ షెహనాజ్, ఇంచార్జి రహంతుల్లా ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. జగనన్నను సీఎంగా అధికారం చేపట్టకుండా అడ్డుకోవాలన్నదే కూటమి నాయకులు రాజకీయం చేస్తున్నారన్నారు. నంద్యాల ప్రజల ఓట్లతో దశాబ్ద కాలం పదవులు అనుభవించిన టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ అభివృద్ధి చేసింది శూన్యమన్నారు. సంక్షేమ అభివృద్ధికి అసలైన నిర్వచనాన్ని వైసీపీ ప్రభుత్వంలో జగనన్న ఇచ్చారన్నారు. మరోసారి అవకాశం కల్పించాలని నంద్యాలను నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌సిడిసిఎల్ డైరెక్టర్ శ శికళ రెడ్డి, వైసీపీ నాయకులు అడ్వకేట్ శ్రీనివాసులు, మునయ్య, కబీర్, నబీరసూల్, పఠాన్, అన్వర్, యేసు, రఫి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శిల్పా రవి

### కూటమితో జతకట్టి అబద్దాల హామీతో

# ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు

★ ఆలూరు వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి

★ హెబ్బటంలో క్రేన్ సహకారంతో గజమాలతో సత్కరించిన నాయకులు, కార్యకర్తలు

★ 500 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలోకి చేరిక

**హొళగుంద, మేజర్‌న్యూస్ :** కూటమితో జత కట్టి అబద్దాల హామీలతో ప్రజలను చంద్రబాబునాయుడు మోసం చేస్తున్నాడని ఆలూరు వైసీపీ అభ్యర్థి బుసినే విరుపాక్షి విమర్శించారు. మంగళవారం మండల పరిధిలోని హెబ్బటం గ్రామంలో తనతో పాటు ఎంపీ అభ్యర్థి బీసీ రామయ్య, వైకుంఠం మల్లకార్జున, శశికళ, మసాల పద్మజ ఇతర నాయకులు పర్యటించారు. గ్రామ నాయకులు వారికి ఘన స్వాగతం పలికారు. బస్టాండ్‌లో క్రేన్‌తో గజమాలను అభ్యర్థి బుసినే విరుపాక్షి వేసి ఘనంగా సత్కరించారు. భారీ జనంతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవత శ్రీ శక్తి సవారమ్మదేవికి పూజలు జరిపించారు. గ్రామంలో ఎస్సీ కాలని, బోయ, కురవ కులస్థులు విరుపాక్షి సమీక్షంలో 500 కుటుంభాలు టీడీపీని వీడి వైసీపీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ భర్త మారేశ్, ఉప సర్పంచ్ సవారప్ప, ప్రభాకర్‌రెడ్డి, బి.మల్లికార్జున, గోఫాల్, శేక్షావలి, తాలూరు శేషప్ప, మహాదేవ, పంపన్న, ఉసేనప్ప, వెంకటేశ్, చిన్న నాగయ్య తదితరులు ఉన్నారు.



ఈ సందర్భంగా అభ్యర్థి బుసినే విరుపాక్షి మాట్లాడుతూ 2014లో కూటమితో హామీలు ఇచ్చి ప్రజలకు ఏమీ చెయలేదన్నారు. ఇప్పుడు కూడా దొంగ హామీలతో ప్రజలను చీటింగ్ చేస్తున్నాడని ఎవ్వరు నమ్మద్దు అన్నారు. సూపర్ సిక్స్, సూపర్ టెన్ అంటూ చెబుతున్నాడని ఏ ఒక్క పథకాలు అమూలు చేయడని చెప్పారు. వచ్చేదే వైసీపీ ప్రభుత్వం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆనంతర గ్రామంలో వీధుల వారిగా పర్యటించి ప్రచారం చేశారు. మండల పరిధిలోని నెరణికి, గజ్జహళ్లి, వందవాగలి, హొళగుంద గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యాక్రమంలో సోదరుడు శ్రీరాములు, కన్వీనర్ సఫివుల్లా, హెబ్బటం శ్రీనివాసరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగభూషన్‌రెడ్డి, ఆన ందగిరి. ఎంపిటిసి ఉరుకుంద, శీను, వినోద్‌రెడ్డి, మల్లిరెడ్డి, పెద్దగోనేహల్ వెంకటరెడ్డి, పార్టీ నాయకులు, కార్యాకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అభివృద్ధి చేశాం.. మరోసారి ఆశీర్వదించి గెలిపించండి



రమ్యరెడ్డిని సన్మానిస్తున్న వైసీపీ నాయకులు

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** అమలు చేయలేని హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేయడమే తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబు నాయుడు ధ్యేయమని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవమ్మ కోడలు రమ్యరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎల్లమ్మగుట్టతాండ, రోళ్ళపాడుతాండ, రోళ్లపాడు, లంకాయపల్లె, కడమకుంట్ల గ్రామాల్లో రమ్యరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు అమర్నాథ్‌రెడ్డి ఆధ్వరయంలో ఆమెకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగనన్న పాలనలో అందరికీ సంక్షేమం, అభివృద్ధి ఫలాలను అందాయన్నారు. మరోసారి వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు శంకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, మాజీ సర్పంచ్ సునిత, మాజీ ఎంపీటీసీ రామాంజనేయులు, ఎంపీటీసీ ఆదిలక్ష్మి, గిరిజన నాయకులు బాబునాయక్, అశోక్‌నాయక్, లూలానాయక్ పాల్గొన్నారు.

## ప్రజలను మోసగించిన జగన్‌ను ఇంటికి సాగనంపండి

**– టీడీపీ నాయకులు పాలకుర్తి తిక్కారెడ్డి, బీటీనాయుడు**



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** నవరత్నాలతో మోసగించిన జగన్‌ను ఇంటికి సాగనంపాలని, టీడీపీని గెలిపించి చంద్రబాబుకు పట్టం కట్టాలని టీడీపీ నాయకులు పాలకుర్తి తిక్కారెడ్డి, బీటీనాయుడు, ఆకెపోగు ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నగరంలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఎన్నికల్లో ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడన్నారు. మోసపూరిత వాగ్దానాలు చేసి అన్ని వర్గాలను నట్టేట ముంచాడన్నారు. యువతకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఎల్‌వి.ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

## ఫ్యాన్ గర్తుకు ఓటు వేసి కాటసానిని గెలిపించండి

**జడ్పీటీసి ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి**



ప్రచారం చేస్తున్న ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి

**గడివేముల, మేజర్‌న్యూస్ :** ఈ నెల 13వ తేది జరుగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తకు ఓటు వేసి వైసీపీ పాణ్యం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డికి భారీ మెజార్టీతో గెలిపించాలని గడివేముల జడ్పిటీసీ ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి అభ్యర్థించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు గడివేములలో జడ్పిటీసీ ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి ఉషా కుమారి, దేశం లక్ష్మీదేవి, బిడుదురి అనురాధ, ఉప సర్పంచ్ బాలచెన్ని, ఎంపీటీసీ మహేశ్వర్‌రెడ్డిలు ఇంటింటా తిరుగుతూ వైసీపీ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆర్.బి. చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని తెలిపారు. టీడీపీ నాయకులు అధికారం చేజిక్కించుకోవడం కోసం కల్లబొల్లి మాటలు చెబుతుంటారని, వాటిని నమ్మువద్దని సూచించారు. వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరిగిందని, వాలంటీర్లు ద్వారా పింఛన్లు ఇంటి వద్దకే పంపిణీ చేయడం జరిగిందని, సచివాలయాల ద్వారా అన్ని సేవలను అదే గ్రామంలోనే ఏర్పాటు చేయడం జరిగిందని, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటుచేసి రైరులకు గ్రామంలో సలహాలు ఇవ్వడంతో పాటు నాణ్యమైన ఎరువులు పంపిణీ చేయడం జరిగిందని, కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఏ నాయకుడు చేయని అభివృద్ధిని చేసి చూపించారని, అలాంటి నాయకుడు మరోసారి అభివృద్ధి చేయాలంటే ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశం నాగేశ్వరరెడ్డి, షేక్‌నబిరసూల రమణారెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విఆర్‌ఓకు వినతిపత్రం ఇస్తున్న టిడిపి నాయకులు

### భూ టైటిల్ లీడ్ యాక్ట్‌ను

## రద్దు చేయండి

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి వై.నాగేశ్వరరావుయాదవ్**

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రల ప్రజలు, రైతుల భూములను ఇతరులకు తాకట్టు పెట్టే భూ టైటిల్ లీడ్ యాక్ట్‌ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి వై.నాగేశ్వరావుయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయానికి టిడిపి నాయకులతో కలిసి వెళ్ళి విఆర్‌ఓ సోమశేఖర్‌నాయుడికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గండికోట రామసుబ్బయ్య, చంద్రపల్లి ఆచారి, నడిగడ్డ నాగేంద్ర, కొంగనపల్లి మధు, చల్లా వీరాంజినేయులు, కృష్ణమోహన్, ఆర్.మల్లికార్జున, కలచట్ల ప్రసాద్, మధుశేఖర్, ఆర్‌సి.మద్దిలేటి, మహేంద్ర, మధు, తదితరులు పాల్గొన్నారు.

### సైకిల్ గుర్తుపై ఓటు వేసి

## ప్రభంజనం సృష్టించాలి

**మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ**

**డోన్, మేజర్‌న్యూస్ :** సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించి, డోన్ నియోజకవర్గంలో ప్రభంజనం సృష్టించాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు. పట్టణంలోని ఇందిరానగర్‌లో వార్డు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, నియోజకవర్గ టిడిపి యువనేత ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా బీసిసెల్ అధ్యక్షులు బెస్త మల్లికార్జునలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కోట్ల సుజాతమ్మ, టిడిపి నాయకులు

## రానుంది తెలుగుదేశం ప్రభుత్వమే

**టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి**

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం ప్రభుత్వం రానుందని, ఎవ్వరు అధైర్యపడకూడదని, వైకాపా రాక్షస పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి లభించబోతుందని టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి అన్నారు. మండల పరిధిలోని ధర్మారం, కోట్లవారిపల్లెలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి, నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి, ధర్మారం మన్నె చిన్ననాగిరెడ్డి, యువ నాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, ధర్మారం మన్నె భరత్‌రెడ్డిలు హజరైయ్యారు. ఈ సందర్భంగా కోట్ల రాఘవేంద్రారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో జగన్‌రెడ్డి అరాచక పాలన సాగించిందని, చంద్రబాబునాయుడిని గెలిపించుకుంటేనే పిల్లల భవిష్యత్తుకు, రాష్ట్రాభివృద్ధితోపాటు పేదల ఎదుగుదలకు సంక్షేమ పథకాలు అందిస్తారన్నారు. ప్రజలంతా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు రఘురెడ్డి, మన్నె హరినాథరెడ్డి, ఎస్‌వి.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శిల్పాను గెలిపించాలంటూ వైసిపి నాయకుల ఎన్నికల ప్రచారం

**– బ్యాలెట్ నమూనాలపై ఓటర్లకు అవగాహన**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డిని గెలిపించాలంటూ వైసిపి నాయకులు, కారయకర్తలు ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. మంగళవారం పట్టణంలో వైసిపి నాయకులు ఎంఎ రషీద్, విజయ్ చౌదరి, పువ్వాడి భాస్కర్, రాజగోపాల్, అమ్మద్ రసూల్, అమ్మద్ హుశేన్, శంకర్, తదితర నాయకులు శిల్పాను గెలిపించాలంటూ ప్రచారం చేస్తు ఎన్నికల బ్యాలెట్ నమూనపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వమంటే సంక్షేమ ప్రభుత్వమని, పాదర్శక పాలన అందించి ప్రతి గడపకు సంక్షమ ఫలాలను అందించిన ఏకైక ప్రభుత్వం వైసిపినే అని అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి ప్రజల కోసమే చివరి శ్వాస విడిచిన దివంగత నేత వైస్ రాజశేఖర్ రెడ్డి అని, తండ్రి పాలనను మించి ప్రజలకు సుపరిపాలన అందించి నవరత్నాల రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. శిల్పా నియోజకవర్గ ప్రజల సంక్షేమాభివృద్దే ఆయువుగా పనిచేసి నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపించారని అన్నారు. కులమతాలకు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత శిల్పాదే అని అన్నారు. సంక్షేమ ఫలాలు కావాలంటే తిరిగి వైసిని గెలిపించుకోవాలని, అందుకు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి, ఎంపి అభ్యర్థి పోచా బ్రహ్మానంద రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి వేయించి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాలెట్ నమూనపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న శంకర్



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కాటసాని

అభివృద్ధి, సంక్షేమం అందించాం..

# మళ్లీ ఆశీర్వదించండి

## – పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్:** ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందిచామని, మళ్లీ ఆశ్వీరదించి ఎన్నికల్లో గెలిపించాలని పాణ్యం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం కల్లూరు మండల పరిధిలోని చిన్నటేకూరు, బస్తిపాడు గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. తనను మరోసారి గెలిపిస్తే కల్లూరు మండలాన్ని అన్ని విధాల మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఈశ్వరయ్య, రమణారెడ్డి, సల్కాపరం సర్పంచ్ మద్దిలేటి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారంలో పాల్గొన్న ప్రజలు

## జోరందుకున్న వైసీపీ ఎన్నికల ప్రచారం



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తుండటంతో వైఎస్ఆర్సిపి నాయకుల ప్రచారాలు గ్రామాలలో జోరందుకున్నాయి. మంగళవారం మండలంలోని హుస్సేనాపురం కాల్వ శకునాల ఓర్వకల్లులో ప్రచారాలు ముమ్మరం చేశారు. హుస్సేనాపురం గ్రామంలో నవరత్నాల పథకాల మేనిఫెస్టోతో ఇంటింటా ప్రచారం చేశారు. చంద్రబాబు హామీలను నమ్మరాదని గతంలో ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. డమ్మీ ఈవెన్ బ్యాలెట్ పేపర్ ప్రజలకు చూపిస్తూ వారికి ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డిని గెలిపించుకుందామని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జే సి ఎస్ మండల కన్వీనర్ లోటరు భాష జీకే వెంగన్న మాజీ సర్పంచ్ చిన్నాయన బొగ్గుల రంగడు పెద్దింటి గోవిందు మధు నన్నూరు మద్దిలేటి ఉప్పలపాడు రామకృష్ణ నాగరాజు హుసేనాపురం వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కలిసి పనిచేసి ఎమ్మెల్యేగా నాన్నను గెలిపించుకుందాం

### కాటసాని శివనరసింహారెడ్డి



**కల్లూరు మేజర్ న్యూస్ :** అందరం కలిసి కట్టుగా పనిచేసి నాన్నను ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం అని టీడీపీ ని వైసీపీలో చేరిన కార్యకర్తలతో కాట సాని తనయుడు శివానరసింహ రెడ్డి అన్నారు. మంగళవారం కాట సాని స్వగృహంలో 27వ వార్డ్ టీడీపీ ఇంచార్జ్ ఎంఎం రెడ్డి తో పాటు 100 మంది కార్యకర్తలు,4వ తరగతి ఉద్యోగుల కాలనికి చెందిన 200మంది టీడీపీ కార్యకర్తలు కాటసాని శివానరసింహ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కండువా వేసుకున్నారు. వారిని సాధరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ లో తగిన గుర్తింపు లేక వైసీపీ లో చేరామని కలిసి కట్టుగా పనిచేసి ఎమ్మెల్యే గా కాటసాని రాంభూపాలరెడ్డి గెలిపిస్తమని అన్నారు. ఈ కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి నాయకుడు శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించుకుందాం : కాటసాని

**పాణ్యం, మేజర్‌న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను ఇచ్చినది. అలాంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలందరూ ఓటేసి గెలిపించుకోవాలి అని అన్నారు. మంగళవారము కొనిదేడు, పాణ్యం గ్రామాలలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. వైసిపి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివి అన్నారు. పేదల కందే సంక్షేమ పథకాలు డైరెక్ట్ గా ప్రజలకే చేరుతున్నాయి అన్నారు. జగనన్న ఇచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఇల్లు లబ్ది పొందిందన్నారు. టిడిపి ప్రభుత్వం ఇచ్చే అమలు కాని హామీలను ప్రజలు నమ్మొద్దు అన్నారు. వైసిపి ప్రభుత్వం లో ప్రతి గ్రామంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ సెంటర్లు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాలు అభివృద్ధి చెందాయి అన్నారు. కాబట్టి ప్రజలు వైసిపి ప్రభుత్వం చేసిన మంచి పనులు దృష్టిలో ఉంచుకొని జరగబోయే ఎన్నికలలో పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచ బ్రహ్మానందం రెడ్డి లకు ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పల్లవి, ఉప సర్పంచ్ పాలం చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ హుస్సేన్ బి, మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి, మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## కర్నూలులోని మాదిగలందరూ టీజీ భరత్‌ను గెలిపించాలి



**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ఎమ్మార్పీఎస్ జాతీయ స్థాయిలో విస్తరించేందుకు సంపూర్ణ సహకారం అందించిన టీజీ కుటుంబం రుణం తీర్చుకునే సమయం వచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ అన్నారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టీజీ భరత్‌ను మంగళవారం ఆయన కార్యాలయంలో మందక్రిష్ణ మాదిగ కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో కూటమి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అనంతరం మందక్రిష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని బలపరుస్తుందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మొదలుపెట్టిన రోజుల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించేందుకు మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ మరచిపోలేని సహకారం అందించాని ఆయన తెలినారు. ఆయన వారసుడిగా రాజకీయాల్లోకి వచ్చిన టీజీ భరత్‌ను గెలిపించేందుకు మాదిగలు సంపూర్ణ మద్ధతు ప్రకటించాలన్నారు.

## బివి.. పొదుపు మహిళలను దోచుకుంది ఎవరూ..!

- ★ స్మార్ట్‌సిటీ అన్నారు .. మున్సిపల్ నిధులు కాజేశారు
- ★ మామూళ్లు ఇవ్వని అధికారులను బెదిరించిన ఘనత ఎవరిది..?
- ★ కోనేరు ధ్వజం



**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** 2014 నుండి 2019 ఏడాది వరకు అధికారంలో తెలుగుదేవం ప్రభుత్వం హామాంలో తమ్ముళ్లు పొదుపు మహిళలను నిలువునా 18 లక్షల రూపాయలు దోచుకోలేదా అంటూ మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డిని నేరుగా మాజీ టిడిపి కౌన్సిలర్ కోనేరు నాగేంద్ర ప్రసాద్ ఓ ప్రకటనలో ప్రశ్నించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనతో ఎమ్మిగనూరు ప్రజలు ముక్కన వేలేసుకున్నారు.. రాజకీయ విశ్లేషకులు కూడా విస్తుపోయ్యారు.. పట్టణం అంతా ఇదే ప్రదాన చర్చగా సాగింది.. ఎమ్మిగనూరుకు స్మార్ట్ సిటి అన్నావు బెంగళూరు నుండి కన్ఫార్టియా కన్సల్టెన్సీ అనే సంస్థను రప్పించి హంగామా చేసిన బివి వారికి అక్షోల్ల మున్సిపల్ నిధులు కట్టబెట్టి సాగనంపావు.. ఎక్కడ రూఐపొందించారు ఎమ్మిగనూరు స్మార్ట్‌సిటీని అని ప్రశ్నించారు కోనేరు .. డబ్బు అందించిన అధికారిణి తన జీతం నుండి లక్షల రూపాయలు అందించి చివరకు కరోనా సమయంలో మరణం చెందినా కుటుంబానికి దోచుకున్న టిడిపి కౌన్సిలర్లు ఏఒక్కరు రూపాయి కూడా అందింవ్వకుండా ఆదుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఇక్కడ ఉద్యోగం చెయ్యాలంటే ముందుగా కప్పం కట్టే అదికారుల మాత్రమే రావాలన్నారు.. వారి దగ్గర లక్షల్లో లంచాలు తీసుకున్న పాపానికి అధికారులు ప్రజలను దోచుకుతిన్నారని ఆరోపించారు. నీరు– చెట్టు మీకు వరంగా మార్చుకుని కోట్ల రూపాయలను సంచుల్లో హైదరాబాద్‌కు తరలించిన ఘణత బివి కే దక్కతుందన్నారు. ఇలాంటి నాయకున్న మళ్లీ ఎన్నుకుంటే ప్రజలు మరోమారు నష్టపోతరని తెలియజేస్తున్నా అన్నారు. ఓటు వేసే పసమయంలో ఆలోచించుకుని ఓట్లు వెయ్యాలని పిలుపునిచ్చారు..

## పోలీసుల ఎదుటే బీసీ ఇందిరారెడ్డిపై దౌర్జన్యం

### – మాజీ ఎమ్మెల్యే బీసీ



కాటసాని ఓబుల్ రెడ్డిని నిలువరిస్తున్న పోలీసులు

**బనగానపల్లె మేజర్‌న్యూస్ :** పోలీసుల ఎదుటే బీసీ ఇందిరారెడ్డిపై వైసీపీ నాయకులు దౌర్జన్యం చేశారని దాడికి యత్నించారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. బనగానపల్లె తెలుగుదేశం అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డికి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి టీడీపీ విజయం ఖాయమని భావించిన వైకాపా నేతలు ఎన్నికల ముందు కవ్వింపు చర్యలకు దిగారు. మంగళవారంనాడు బనగానపల్లె కూరగాయల మార్కెట్‌లో అన్ని అనుమతులతో టీడీపీ అభ్యర్థి సతీమణి బీసీ ఇందిరారెడ్డి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోవైపు ఎటువంటి అనుమతులు లేకుండా అదే కూరగాయల మార్కెట్‌కు ప్రచారానికి వైకాపా అభ్యర్థి కాటసాని సతీమణి జయమ్మ , కోడలు మేధాశ్రీ రెడ్డి వచ్చి వైసీపీ ప్రచార రథాన్ని బీసీ ఇందిరమ్మ వాహనానికి అడ్డు పెట్టారని కాటసాని రామిరెడ్డి కుమారుడు ఓబుల్ రెడ్డి తాను అనుచరులతో రాళ్లతో, రాడ్లతో దౌర్జన్యాలకు పాల్పడుతూ మార్కెట్‌లోని చిరు వ్యాపారుల కూరగాయలను ధ్వంసం చేశారని అక్కడే ఉన్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్, పోలీసుల ఎదుటే దౌర్జన్యానికి దిగారని దీనిని టీడీపీ అభ్యర్థి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు తావు లేదని ఓటమి భయంతోనే కాటసాని కుటుంబం దౌర్జన్యాలకు పాల్పడుతూ కుట్ర రాజకీయాలకు తెరలేపుతున్నారని ఈ ఘటనపై పోలీసులు న్యాయ విచారణ జరిపించాలని బీసీ జనార్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## పేదల సంక్షేమమే వైఎస్సార్సీపీ లక్ష్యం : బుట్టా ప్రతుల్



**నందవరం, మేజర్‌న్యూస్ :** ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండల కేంద్రం నందు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మిగనూరు వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక తనయుడు బుట్టా ప్రతుల్ .రాష్ట్రంలో పేదలకు సంక్షేమం,విద్య,వైద్యం అందించటడమే వైఎస్సార్సీపీ లక్ష్యమని ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ.. గతంలో పేదలు అనారోగ్యం పాలైతే అప్పులు చేసి కుటుంబ సభ్యలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ఆ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయన్నారు ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల ఉంచి రూ.25 లక్షల వరకు పెంచామని చెప్పారు. మనబడి నాడు–నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి కార్పొరేట్ పాఠశాల స్థాయిలో తీర్చిదిద్దామని తెలిపారు. మే 13న జరగనున్న సార్వత్రి ఎన్నికల్లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యేగా బుట్టా రేణుక గారిని,కర్నూలు ఎంపీ అభ్యర్థి బి.వై.రామయ్య గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇందుకు రెండు ఫ్యాన్ గుర్తుపై ఓటు కు బటన్ నొక్కాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నందవరం మండలం పార్టీ ముఖ్య నేతలు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-1
(For Candidate to publish in news papers, TV)

**Declaration about Criminal Cases**
(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536/2011 (public interest foundation and Ors Vs. Union of India & Anr.)

Name of the Address of the Candidate: BUTTA RENUKA,
**W/o Butta Siva Neelakanta,**
**H.No.1/2355-11, Silpa Estate,**
**Near Ayyappa swamy Temple,**
**Yemmiganur 518 360**
**Kurnool Dist.**

Name of the Political Party: Yuvajana Sramika Rythu Congress Party

Name of the Election: 2024 General Elections

Name of the Constituency **: 144 Yemmiganur Assembly**

| Sl. No | Pending criminal Cases | | | Details about the cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the court | Case No. and status of the case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of the court & Date(s) of order(s) | Description of offences and punishment imposed |
| 1 | Judicial First Class Magistrate court, Kurnool | Crime No. 61/2014 Pending | U/Sec. 171(F)& 188 of IPC | Nil | Nil |
| 2 | Economic Offences Court, Hyderabad | CC 55,58 and 59 of 2016 before Economic Offences Court, Hyderabad | Section 276 CC Income Tax Act, 1961 | Nil | Nil |

**sd/s.mt BUTTA RENUKA**
Yemmiganuru Constituency
**144- Yemmiganur Assembly**

# రైతులను ముంచిన వైకాపాకు ఓటమి తప్పదు


ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న కోట్ల సుజాతమ్మ

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** రాష్ట్రంలోని రైతుల కష్టాలను, వారు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా పాలన సాగించిన వైకాపాకు ఓటమి తప్పదని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామంతో పాటు ప్యాపిలి పట్టణంలో మంగళవారం నిర్వహించిన బాబుష్యూరిటీ....భవిష్యత్తుకు గ్యారంటీ ఎన్నికల ప్రచారంలో కోట్ల సుజాతమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు చంద్రపల్లె గ్రామంలో వై.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో, పట్టణంలోని నడిమిగేరిటిడిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈనెల 13వ తేదిన జరగబోయే ఎన్నికల్లో ప్రజలు తమఓటు అనే వజ్రాయుధంతో వైకాపా అరాచకపాలను అంతమొందించాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తుకు అనుభవశాలి చంద్రబాబు కావాలో, ప్రజలను, రైతులను నిండా ముంచిన జగన్ కావాలో మీ చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, మాజీ ఎంపిపి తొప్పెల శ్రీనివాసులు, గడ్డం అంకిరెడ్డి, గొల్ల రామ్మోహన్‌యాదవ్, నడిగడ్డ నాగేంద్ర, కొంగనపల్లి మధు, చంద్రపల్లి ఆచారి, టిడిపి మండల అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, ఖాజాపీరా, చల్ల వీరాంజినేయులు, ఆర్.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ మధు, మామిళ్ళపల్లె మోహన్, జక్కసానికుంట్ల మహేష్‌యాదవ్, బీజేపి దామోదర్‌నాయుడు, తొప్పెల వెంకటేష్, సీబిల్లి రంగన్న, ప్రతాపరెడ్డి, గండికోట రమేష్, రాజా రవి, ఆర్.మల్లికార్జున, బ్యాంక్ శీను, బర్మా శ్రీధర్, పూజారి శివకిషోర్, కుక్కల వెంకటేష్, ఎస్‌కె.వలి, సందీప్, మధుశేఖర్, పుల్లయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డికేటి పట్టాలు, ఇంటి పట్టాలు ఇస్తామని లక్షలు వసూలు చేసిన వైసీపీ నాయకులు

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** పేద ప్రజలకు డికేటి, ఇండ్ల పట్టాలను ఇప్పిస్తామని లక్షల రూపాయలు కమీషన్ల రూపంలో దండుకున్నారని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ అన్నారు. ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా సంజామల మండలంలోని రామిరెడ్డిపల్లె పేరుసోమల గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా నాయకులు ప్రజలకు పట్టాలు ఇప్పిస్తామని కమీషన్లు దండుకున్నారని పేరుసోమలలో షాదీఖాన కట్టిస్తానని మాట ఇచ్చిన వైసీపీ నాయకులు మాట తప్పారని బీసీ జనార్ధన్ రెడ్డి గెలవగానే షాదీఖాన నిర్మానం పూరి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వం నిబంధనల పేరుతో సంక్షేమ పథకాలకు తూట్లు పొడిచిందని ప్రతి పథకానికి అనేక నిబంధనలు పెట్టి ప్రజలను వంచించిందని తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ఎటువంటి నిబంధనలు లేకుండా మహిళా శక్తి పథకం ద్వార ప్రతి కుటుంబంలో 18సంవత్సరాలు నిండిన ఆడపడుచులకు 1500రూపాయలు ప్రతి నెల జమ చేయడం జరుగుతుందని అలాగే చదువుకునే పిల్లలకు 15000వేల రూపాయలు రైతులకు 20,000వేల రూపాయలు ప్రతి నెల 4వేల రూపాయల పెన్షన్ అందివ్వడంతోపాటు ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను అందించనున్నట్లు ఆమె తెలిపారు.



# ప్రజలు ఆలోచించి మంచికి పట్టం కట్టండి

**సిరివెళ్ల, మేజర్ న్యూస్ :** ప్రజలు ఆలోచించి మంచి పట్టం కట్టాలని ఆళ్లగడ్డ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖిలప్రియ, తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాం పుల్లారెడ్డిలు అన్నారు. మంగళవారం సిరివెళ్ల మండలంలోని కోట పాడు గ్రామంలో ప్రజా గళం రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కావాలంటే ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో వైకాపా పాలనకు చరమగీతం పాడాలన్నారు. తాలూకా జనసేన నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ నవరత్నాల పేరుతో సంక్షేమం అంటూ మనకు పది రూపాయలు ఇచ్చి ?100 దోచుకుంటున్నారన్నారు. ప్రజలు ఆలోచించాలని మంచికి పట్టం కట్టాలని మే 13న జరిగే ఎన్నికల్లో ఆళ్లగడ్డ తెదేపా అభ్యర్థి భూమా అఖిలప్రియ ను, నంద్యాల పార్లమెంటు టిడిపి అభ్యర్థి బైరెడ్డి శబరిలకు సైకిల్ గుర్తు పై రెండు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. ఈ ప్రజా గళం కార్యక్రమంలో ఇరిగెల విశ్వనాథరెడ్డి, కోటపాడు గ్రామ జనసేన పార్టీ నాయకులు ఎర్రగుడి రమణ యాదవ్ , పసుల నరేంద్ర, పెసరాయి చాంద్ బాషా , పెద్ద బాలయ్య తదితర జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


రోడ్ షోలో పాల్గొన్న ఇరిగెల, భూమా అఖిలప్రియ

# హౌస్ సర్జన్లు ఎఫ్‌ఆర్‌ఎస్‌లో అటెండెన్స్ ఉండాలి


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలోని అన్ని విభాగాలలో ఉండే హౌస్ సర్జన్లు ఎఫ్‌ఆర్‌ఎస్‌లో తప్పకుండా అటెండెన్స్ వేసేలా చర్యలు తీసుకోవాలని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వెంకట రంగారెడ్డి అన్నారు. మంగళవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాల ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్‌ఓడీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ అన్ని విభాగాల్లో ఆరోగ్యశ్రీ టార్గెట్లను విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఆసుపత్రిలోని పలు విభాగాల్లో రిజెక్టు అయిన ఆరోగ్యశ్రీ కేసులలో 57లో 40కేసులు అప్రూవల్ అయ్యాయని తెలిపారు. హౌస్‌సర్జన్ లపై హెచ్‌ఓడీలపై మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. డాక్టర్లు ప్రభాకర్‌రె డ్డి, హరిచరణ్, వెంకటేశ్వరరావు, హేమనళిని, వెంకటరమణ, శ్రీనివాసులు,రాధారాణి,మంజులభాయి, పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రంలో స్వర్ణ యుగం...మాండ్ర

**– అభివృద్ధి కావాలంటే సైకిల్ రావాలి – వైసీపీ పాలనలో అభివృద్ధి నిల్..కాతా రమేష్‌రెడ్డి**


రోడ్డుషోలో పాల్గొన్న మాండ్ర

**మిడ్తూరు, మేజర్‌న్యూస్ :** మిడ్తూరు మండల కేంద్రంలో అలగనూరు, సుంకేసుల గ్రామంలో నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి మరియు మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు షో నిర్వహించారు. మండల కేంద్రం లో ప్రధాన బస్టాండు కూడలిలో రోడ్లంతా పసుపు మయం అయ్యాయి. వైసీపీ పాలనలో అభివృద్ధి నిల్ అవినీతి ఫుల్ రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం నిషేదం అని అధికారంలోకి వచ్చి మద్యం సిండికేట్‌గా మారిందని మాండ్ర శివానందరెడ్డి అన్నారు.సైకోముఖ్యమంత్రిని రాష్ట్రంలో లేకుండా తరిమికొట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామంలో ఎక్కడ అభివృద్ధి చెందిందని వైసీపీ నాయకులు ఓట్లు అడుగుతున్నారన్నారు. రాష్ట్రం బాగుండాలంటే బాబుతోనే సాధ్యమని త్వరలోనే రాష్ట్రంలో స్వర్ణయుగం రాబోతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని గిత్తా జయసూర్యను, శబరమ్మకు ఓటు వేసి గెలిపించుకోవాలని బాబు మ్యానిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాలను పేదలకు వరాలని ఈ రోజు నుండి సీఎంకు కౌంటౌడౌన్ స్టార్ట్ అయ్యిందని కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే 18 ఏండ్లు నిండిన ప్రతి ఆడబిడ్డకు 1500ల రూపాయలు, తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంత మంది చదువుకున్న ప్రతి విద్యార్థికి 15000ల రూపాయలు, ఇంటింటికి 1వ తేదినాడే 4000ల రూపాయల పింఛన్, అన్నదాతకు రైతు సహాయం కింద 20,000ల రూపాయలు, మహిళలకు ఉచిత బస్సు, పండుగలకు పండుగ కానుకగా కిట్లు మంజూరు చేస్తారని ప్రతి ఒక్కరూ గుర్తించుకొని ఐదు సంవత్సరాల పాలనలో ఈ జగనాసురుడిని వధించడమే ధ్యేయంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మిడ్తూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేస్తామని గత పాలకులు అధికారంలోకి వచ్చిన వెంటనే లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేస్తామని చెప్పడం, అలగనూరు రిజర్వాయరు ఆనకట్టను పూర్చలేని నాయకులు ఎత్తిపోతల పథకం సాధిస్తారా అని వైసీపీపై విమర్శనాస్త్రాలు మాండ్ర శివానందరెడ్డి బుక్కించారు. మే 13న జరుగబోయే సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థిబైరెడ్డి శబరమ్మను, ఎమ్మెల్యే అభ్యర్థి గిత్తా జయసూర్యను గెలిపించుకొని చంద్రబాబుకు కానుకగా ఇద్దామని మండల కన్వీనర్ కాతారమేష్‌రెడ్డి పిలుపునిచ్చారు.కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, కాతా రామచంద్రారెడ్డి, తువ్వా భగీరథరెడ్డి, కాతా విష్ణువర్ధన్‌రెడ్డి, కాతా హరిసర్వోత్తంరెడ్డి, బన్నూరు శ్రీనివాస్‌రెడ్డి, యరబం హరిసర్వోత్తంరెడ్డి కమతం రాజశేఖర్‌రెడ్డి, కమతం వీరారెడ్డి, కలమందలపాడు సర్వోత్తంరెడ్డి, బన్నూరు రమణారెడ్డి, సంపంగి రవీంద్రబాబు, వంగాల శివరాంరెడ్డి, గుండం సర్వోత్తంరెడ్డి, భూపాల్‌రెడ్డి, అలగనూరు సుధాకర్ యాదవ్, మండల యువజన విభాగం నాయకుడు ప్రమోద్‌రెడ్డి, సుభాన్, ఐటీడీపీ కన్వీనర్ ఇంతియాజ్, పైపాలం వెంకటయ్య, డీలర్ వెంకటేశ్వర్లు, తుపాకుల షాలుబాషా, తదితర టీడీపీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

**FORMAT C-1**

(For Candidate to publish in news papers, TV)

**Declaration about Criminal Cases**

(As per the judgment dated 25th September, 2018 of Hon'ble Supreme court in WP (Civil) No.536/2011 (public interest foundation and Ors Vs. Union of India & Anr.)

Name and Address of the Candidate: **YALLAREDDY GARI BALANAGI REDDY**
S/o Late Y. Bheema Reddy,
H.No.2/179, Kachapuram village,
Mantralayam Mandal, Kurnool District.

Name of the Political Party: Yuvajana Sramika Rythu Congress Party

Name of the Election: 2024 General Elections

Name of the Constituency: 145 Mantralayam Assembly

| Sl. No | Pending criminal Cases | | | Details about the cases of conviction for criminal offences | |
|---|---|---|---|---|---|
| | Name of the court | Case No. and status of the case | Section(s) of Acts concerned and brief description of offence(s) | Name of the court & Date(s) of order(s) | Description of offences and punishment imposed |
| 1 | IIAddl.Judicial First Class Magistrate court, Adoni | CC 22/18Case is posted for trail | U/Sec.177(b)1 (a),186,188,341 IPC, Sec. 127 & 134 of epresentation of People Act, 1951,U/Sec.8(b) of A.P. Prohibition Act and Sec. 53 of A.P.R.T.Act and Sec. 177 of MV Act. | Nil | Nil |

**YALLAREDDY GARI BALANAGI REDDY,**
Mantralayam, Constituency.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్**
**కాంగ్రెస్ పార్టీలో చేరిన 700 కుటుంబాలు**



కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీతోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని, ఏపీ ప్రత్యేక హోదా కూడా వస్తుందని, ముస్లింల మైనార్టీల సంక్షేమం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కర్నూలు పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి లక్కీటు రాంపుల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారంఎమ్మిగనూరుకు విచ్చేసిన ఆయన సమక్షం లో యువజన నాయకుడు దాదా ఖలందర్ ఆధ్వర్యంలో 9 ,10,11 వార్డులకు చెందిన దాదాపు 700 మైనార్టీ కుటుంబంలో ఎమ్మిగనూరు కాంగ్రెస్ అభ్యర్థి ఖాసీం వలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించిన లక్కీ టు రామ్ పుల్లయ్య యా దవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు ముస్లింల, మైనార్టీల సంక్షేమం కొరకు పాటుపడింది ఒక కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అనం తరం పార్టీలో చేరిన కలందర్ అనుచరు లు మాట్లాడుతూ రాహుల్ గాంధీ



మాట్లాడుతున్న రాంపుల్లయ్య యాదవ్

ప్రధాని కావడమే తమ లక్ష్యమని తెలిపారు.ప్రధాని మోడీమోసపూరిత హామీలతో రెండు దఫాలుగా భారత ప్రజానికం మోసపోయారని అంతేకాకుండా మైనార్టీలు గా లౌకికవాదానికి కట్టుబడి ఉన్న భారత ప్రజలను లౌకికవాదం నుండి సామ్యవాదం పేరుతో ఆయా సామాజిక కుల వర్గాల మధ్య చిచ్చుపె ట్టేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని వారన్నారు. భవిష్యత్తు లో దేశ ప్రజలకు వారి మనుగడకు ఎలాంటి ముప్పు కలగకుం డా ఉండాలంటే తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ఆదరించి భారత సౌష్టవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని వారన్నా రు. ఈ కార్యక్రమంలో గౌస్, మహబూబ్ బాషా, ధను, షాకీర్, జాకీర్, అల్తాఫ్, భాష, సత్తార్ మొదలగు మహిళ లు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# విద్యా విప్లవానికి నాంది పలికిన జగన్- ఎమ్మెల్యే శిల్పారవి



మాట్లాడుతున్న శిల్పా రవి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రతి పేద వాని పిల్లలు ఉన్నత చదువులు చదవలని విద్యా విప్లవానికి ముఖ్యమంత్రి జగన్ నాంది పలికారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి అన్నారు.మంగళవారం సాయంత్రం ఆయన, పిపినాగిరెడ్డి తో కలిసి చాబోలు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. శిల్పా మాట్లాడుతూ నాడు నేడుతో ప్రభుత్వ పాఠశా లల రూపురే ఖలను మార్చారన్నారు. సంక్షేమం, అభివృద్ధికి అండగా నిలవాలని కోరారు. నంద్యాల నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులను అధునీకరించి, నాణ్యమైన వైద్యం అందించామన్నారు.జనార్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**టీడీపీ నేతలకు ఓటమి భయం- ఎమ్మెల్యే శిల్పారెడ్డి :** టీడీపీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని శిల్పారెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి ఆమె చాబోలు గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ టీడీపీ నేతలకు కనిపించడం లేదన్నారు. జగనన్న దిశ నిర్దేశంతో శిల్పా రవన్న అభివృద్ధి, సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మౌనిక, దావీద్, హుసేన్ బాష, రాజగోపాల్‌రెడ్డి, మదార్‌సా, నాగనందారెడ్డి, అహమ్మద్ హుసేన్, యోహాన్, ఆయుబ్, ఫరూక్, విశ్వనాథ్‌రెడ్డి, మధుగోపాల్‌రెడ్డి, అక్రమ్, శివ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉయ్యాలవాడ మండలంలో వైకాపా నాయకుల విస్తృత ప్రచారం

**ఎమ్మెల్యే అభ్యర్థి గంగుల, ఎంపీ అభ్యర్థి పోచా ల రోడ్ షో**



రోడ్ షో లో మాట్లాడుతున్న గంగుల నాని

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి కావాలని వైకాపా ఎమ్మె ల్యే అభ్యర్థి గంగులనాని,నంద్యాల పార్లమెంట్ వైకాపా అభ్యర్థి పోచ బ్రహ్మానంద రెడ్డిలు అన్నారు. మంగళవా రం ఉయ్యాలవాడ మండలంలోని ఆర్ పాంపల్లె, కొండపల్లె, సుద్ధమల్ల, పడిగెపాడు, రూపన గూడి, ఇం జేడు తదితర గ్రామాల్లో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి గం గుల నాని పోచ బ్రహ్మానందరెడ్డి తో కలిసి రోడ్ షో నిర్వహించారు.ఈసందర్భంగా రోడ్‌షోలో మాట్లాడు తూ దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమం మన రాష్ట్రంలో జరిగిందని పేద వర్గాల సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని, అభివృద్ధి సంక్షేమ ప్రభుత్వా న్ని ఆదరించాలని ఓటర్లను కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వ దించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ రోడ్ షోకు ప్రజలనుండి మంచి స్పందన లభించింది. ఈ ప్రచార కార్యక్రమంలో ఆళ్లగడ్డ తాలూకా వైకాపా నాయకులు భూమా కిషోర్ రెడ్డి, మండల కన్వీనర్లు, ఎంపీపీ, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ

**బనగానపల్లెరూరల్,న్యూస్‌:** బనగానపల్లె పట్టణంలో మంగళవారంనాడు ఉదయం స్థానిక కూరగాయల మార్కెట్ నందు టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటు చేసుకుంది. మార్కెట్‌లో ఒకరిపై ఒకరు రాళ్లు, కట్టెలు, టబ్బులతో దాడులకు దిగారు. బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ మార్కెట్‌లో ప్రచారానికి రాగా వైసీపీ ఎమ్మెల్యే సతీమణి కాటసాని జయమ్మ, వారి కోడలు మేధాశ్రీ రెడ్డీ, వారి తనయుడు కాటసాని ఓబుల్ రెడ్డీలు అటువైపుగా ప్రచారం నిర్వహిస్తుండటంతో ప్రచార వాహనం అడ్డుగా ఉన్న విషయమై తీవ్ర ఘర్షణకు దారితీసి ఒకరిపై ఒకరు దాడులకు దిగేలా పరిస్థితి చోటుచేసుకుంది. ఈ దాడులను పోలీసులు నిలువరించలేక పోయారు. ఈ దాడుల్లో సామాన్య ప్రజలు కూరగాయల వ్యాపారులు భయాందోళనకు గురి కావడంతోపాటు కూరగాయల వ్యాపారులు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. ఇరు వర్గాలకు చెందిన పలువురికి గాయాలు కాగా వారిని బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బనగానపల్లె పట్టణంలో ఎన్నికలవేళ ఘర్షణలు చోటుచేసుకోవడంతో ఏ క్షణంలో ఏం జరుగుతోందోనన్న భయం గుప్పెట్లో బనగానపల్లె పట్టణ ప్రజలు ఉన్నారు.



గొడవను అదుపు చేస్తున్న సి.ఐ సుబ్బారావు

# ఐదేళ్లు ప్రజలకు కష్టం రాకుండా చూసుకుంటా..టీజీ భరత్

**కర్నూలు మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఒక్కసారి తనకు ఓటు వేసి గెలిపిస్తే..ఐదేళ్లపాటు కర్నూలు నియోజకవర్గ ప్రజలకు కష్టం రాకుండాచూసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టీజీ భరత్ అన్నారు. నగరంలోని 45వ వార్డు మమతా నగర్, ఆయుష్మాన్ ఆసుపత్రి ప్రాంతం, 44వ వార్డు రామలింగేశ్వర్ నగర్, వెంకటరమణ కాలనీ ప్రాంతాల్లో ఆయన టీజీ భరత్ భరోసా యాత్ర చేపట్టారు. ఇంటింటికి వెళ్లి మే 13వ తేదీన జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. డమ్మీ ఈవీఎం మిషన్లు చూపించి ఎలా ఓటు వేయాలో ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పెట్టుబడులు రాక రాష్ట్రం అప్పుల్లో కూరుక పోయిందన్నారు. ఉద్యోగాల నోటిఫికేషన్లు లేక యువత ఇతర రాష్ట్రాలకు వలస వెళు తున్నారని అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రత్యేక రాయితీలు ప్రకటించి ఏపీకి కంపెనీలు తీసుకువ



స్తారని అన్నారు. ఇక కర్నూలుకు తాను ఎమ్మెల్యే అయ్యా క ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. పారిశ్రామికవేత్తగా తనకు ఉన్న అను భవంతో కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు. ఐదేళ్లలో కర్నూలు రూపురేఖలు మార్చేస్తానని చెప్పారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇచ్చి తన పనితీరు చూడాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు, జనసేన నాయకులు, బూత్ ఇంఛార్జులు పాల్గొన్నారు.

# కోట్లను అధిక మెజార్టీతో గెలిపించండి

**డోన్, మేజర్‌న్యూస్‌:** సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలి పించాలని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ ప్రజలను కోరా రు. మండల పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో కోట్ల సుజాత మ్మ గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఆమె గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని, కూటమి అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డిని గెలిపించాల ని ప్రజలను విజ్ఞప్తి చేశారు. యువనాయ కురాలు కోట్ల నివేదితరెడ్డి, యువ నాయకులు ధర్మారం మన్నె భరత్‌రెడ్డి, గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సూర్య



## మంత్రాలయంలో ఈదురు గాలులు,
# వడగండ్ల వాన



నేలకొరిగిన చెట్లు

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు
- గ్రామాలు అంధకారం
- విద్యుత్ సరఫరా బంద్ కావడంతో తప్పని నీటి కష్టాలు

**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని బుధూరు, సూగూరు, తిమ్మాపురం, మాధవరం, వగరూరు, చిలకలడోన, కల్లుదేవకుంట, మంత్రాలయం, రచ్చుమర్రి, రాంపురంలతోపాటు గ్రామాల్లో భారీగా ఈదురుగాలులు, వడగండ్లవాన సోమవారం అర్ధరాత్రి కురిసింది. ఈ ఈదురు గాలులకు చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోయి విద్యుత్ తీగలు తెగిపోవడంతో గ్రామాల్లో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడి సరఫరా బంద్ కావడంతో అంధాకారంగా గ్రామాలు మారాయి. ఈ సరఫరా బంద్‌కావడంతో ప్రజలు, పిల్లలు, వృద్ధులు ఉక్కపోతతో, దోమలతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ సరఫరా లేకపోవడంతో తాగునీటికి కష్టాలు తప్పలేదు. కనీసం బోర్ల వద్ద నీటిని తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఒక్క బుధూరు గ్రామంలో సుమారు 10 విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో గ్రామం చీకటిమయంగా మారింది. ఈ విషయం తెలుసుకొన్న విద్యుత్ సిబ్బంది స్పందించి మరమ్మత్తులు చేపట్టారు. మరమ్మత్తులు చేపట్టారు గాని, పూర్తిస్థాయిలో పనులు కాకపోవడంతో విద్యుత్ సరఫరా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వచ్చింది. మిగిలిన పనులు పూర్తి చేసి, సరఫరా చేసి ప్రజల సమస్యలను తీర్చాలని కోరుతున్నారు.



నేలకొరిగిన చెట్లు

## జగన్ ప్రభుత్వంలో
# ప్రజల ఆస్తులకు రక్షణ కరువు

- ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దుపై కలెక్టర్‌కు వినతి
- నంద్యాల పార్లమెంటు టీడిపి అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాలరూరల్, మేజర్‌న్యూస్:** ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ 2022 (ఆంధ్రప్రదేశ్ భూ యాజమాన్య హక్కు చట్టం)తో ప్రజల ఆస్తులకు జగన్ ప్రభుత్వంలో రక్షణ కరువైందని, చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని నంద్యాల టీడీపీ లోక్ సభ అభ్యర్థి డాక్టర్ బైరెడ్డి శబరి డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులుకు ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేయాలని కోరుతూ శబరి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ చట్టంతో అతి సులువుగా ప్రజల ఆస్తులను అన్యాక్రాంతం కావచ్చునన్న భయం ప్రజల్లో నెలకొందన్నారు. టైట్లింగ్ రిజిస్ట్రేషన్, ల్యాండ్ అపిలేట్ అథారిటి నియామక సూత్రాలు, వివాదాల రిజిస్ట్రేషన్ నిర్వహణ, యాజమాన్య హక్కుల వివాదాల పరిష్కారాలను సివిల్ కోర్టుల పాత్ర పూర్తిగా తొలగించారన్నారు. రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఒరిజినల్ పత్రాలను అందించకపోవడం హైకోర్టులోనే అంతిమ పరిష్కారం చూపిన మార్గం రాష్ట్రంలోని సామాన్య రైతులకు చట్టం వల్ల న్యాయం దూరం కానుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాక్రాంతమైనపుడు నేరుగా న్యాయస్థానంకు బాధితుడు వెళ్లడానికి అవకాశ చట్టంలో లేదని, బాధితుడు సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలని చట్టం చెబుతుందన్నారు. ఇలాంటి నల్ల చ ట్టాన్ని తెచ్చిన జగన్ ప్రభుత్వానికి మళ్లీ ఓటు వేయాలా? అని ఆమె ప్రశ్నించారు. ప్రజల ఆస్తులకు రక్షణ కావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, టిడిపి ప్రభుత్వం నల్ల చట్టాన్ని రద్దు చేస్తామని ఇప్పటికే చంద్రబాబు ప్రకటించారన్నారని ఆమె గుర్తు చేశారు.



కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బైరెడ్డి శబరి

# రానున్నది మీ జగనన్న పాలననే..!

- ★ చంద్రబాబు మోసాల పాలనను ప్రజలు వ్యతిరేకిస్తున్నారు
- ★ ఊరు అభివృద్ధి, గడపకు సంక్షేమం జగనన్నతోనే సాధ్యం
- ★ మీ ఆడపడుచుగా ఆశీర్వదించండి.. అందరిని ఆదుకుంటా
- ★ అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపుతా

: బుట్టా రేణుక





**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో మరోమారు రానున్న మన జగనన్న పాలననే.. ప్రజలు మరోమారు సంక్షేమ సారధ్యం కోసం ఎదురు చూస్తున్నారు.. బాబు మోసాల పాలన మాకొద్దు అంటున్నారు.. ఈ నేపద్యంలో ఎమ్మిగనూరు నుండి మీ ఆడపడుచుగా మన జగనన్నకు ఓటుతో కానుకగా పంపండి అందరిని ఆదుకుంటా అంటూ బుట్టారేణుక ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తించారు. మంగళవారం గోనెగండ్ల మండలం చిన్ననెలటూరు, గాజులదిన్నె గ్రామాల్లో రోడ్డుషో నిర్వహించారు. ప్రజలు బ్రహ్మరథం పట్టారు.. అడుగడుగున గజమాలలతో సత్కరించారు.. సదర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికలు రాష్ట్ర ప్రజలకు ఆలోచించుకుని వేసే ఓట్లుకు నిదర్శనంగా నిలువనున్నాయి.. 14 ఏళ్లు రాష్ట్రాన్ని ఏలిన నాయకుడు చంద్రబాబు చేసిన పాలన చూడండి.. మరో పక్క ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా మహమ్మారి నుండి రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యంగా ఆదుకుంటూనే సంక్షేమాన్ని ఇచ్చిన మాటకు కట్టుబడి అందించారన్నారు. కేవలం మూడేళ్లు మాత్రమే అసలు పాలన జరిగిందని ఇది ప్రజలకు కూడా తెలుసు అన్నారు. ప్రజల గురించి.. అందులో పేదల గురించి ఆలోచించే నేత ఎవరన్నా ఉన్నారంటే అది మన జగనన్ననే అని గుర్తుంచుకుని కూటమి అభ్యర్థిని ఓడించి చంద్రబాబుకు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడే జగనన్న ఆశయసాదనలో పయనిస్తా.. అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపుతా రానున్న ఐదేళ్లలలో తాగునీరు, సాగునీరు సమస్యకు ప్రదానంగా నిధులు రాబట్టడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామాల్లో మురుగు కాలువలను, సిసి రోడ్డుల వ్యవస్థను రూపు మారుస్తామన్నారు. 13వ తేదిన ఎన్నికల్లో రెండు సార్లు ఓటర్లు అయిన మీరు ఫ్యాన గుర్తుకు బటన్ నొక్కండి మరో ఐదేళ్లు సంక్షేమం అనే బటన్ జగనన్న నొక్కడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు , ఎంపిటిసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీని ఆదరించండి...
# ప్రజల జీవితాల్లో వెలుగు నింపండి

### సైకిల్ గుర్తుకు ఓటేస్తే మీ భవిష్యత్తుకు బంగారు బాట



**ఆలూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీని ఆదరిస్తే పేద ప్రజల జీవితాల్లో వెలుగు నింపాలని ఆలూరు తెదేపా అభ్యర్థి వీరభద్ర గౌడ్ అన్నారు. మంగళవారం ఆలూరు నియోజకవర్గంలో దేవనకొండ మండలంలో కప్పట్రాళ్ల, జిల్లేడు బుడకల,వెంకటాపురం తదితర గ్రామాల్లో వారు టీడీపీ నాయకురాలు కప్పట్రాళ్ల బొజ్జమ్మ,రమాచబద్ర నాయుడు,మండల కన్వీనర్ విజయ్ గౌడ్, జనసేన నాయకులు వెంకప్ప లతో కలసి విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైకిల్ కు ఓటెయ్యాలని సైకో జగన్ ను తరిమికొట్టాలని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే మూడు గ్యాస్ సిలెండర్ లు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తారని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో తెదేపా అధికారంలోకి రాబోతుందని ప్రజలు జగన్ ఉత్తుత్తి బటన్ నొక్కుడులకు మోసపోవద్దని అన్నారు. ఒకప్పుడు దేవనకొండ మండలం అంటే వెంకతప్ప నాయుడు గుర్తుకు వచ్చేవారని అన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం తపన పడుతుంటే వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించిందని అన్నారు. జిల్లాలో తెదేపా విజయాన్ని ఎవ్వరూ ఆపలేరని సీఎం గా చంద్రబాబు ప్రమాన్ స్వీకారం చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, ఉచ్చీరప్ప రంగన్న, నాగరాజు, వెంకటస్వామి గౌడ్ పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్‌ను రూ.ఐదు వందలకే అందిస్తాం

### కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి లక్కీటూ రాంపుల్లయ్యయాదవ్

### రైతులకు రుణమాఫీ జరగాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి



**ఆలూరు, మేజర్‌న్యూస్ :** దేశంలో, రాష్ట్రంలో ఐదు వందలకే గ్యాస్ సిలెండర్, రైతుకు రుణమాఫీ, ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్తి లక్కీ టూ రాం పుల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో వారు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశంలో నిరుద్యోగ యువత అధికంగా ఉందని 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అలాగే రుణమాఫీ రెండు లక్షల వరకు అందిస్తామని అన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు జోడో యాత్ర చేపట్టారని అలాగే మణిపూర్ నుండి గుజరాత్ వరకు న్యాయయాత్ర చేశారన్నారు. ఇప్పటికే దేశంలో కుల,మతాలతో అట్టుడికి పోతుందని అన్నారు. దేశంలో బీజేపీ పార్టీకి టిడిపి, వైసీపీ పార్టీలు కొమ్ము కాస్తున్నాయని విభజన హామీలు అమలు కావాలన్నా, ప్రత్యేక హోదా రావాలన్నా దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని వారు తెలిపారు. కార్యక్రమంలో వామపక్ష నాయకులు భూపేష్, హనుమంతు, నారాయణస్వామి, రామాంజి నేయులు, చంద్రకాంత్ రెడ్డి, రంగన్న, రామాంజి, బంగారు ఈరన్న లు పాల్గొన్నారు.